నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES



అంతర్గాం: రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రచారానికి తరలివచ్చిన ప్రజలు

# గడపగడపకూ గులాబీ సేన

..లోపలిపేజీల్లో



మంథని: వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



ధర్మారం: అంబేద్కర్ చౌరస్తాలో గులాబీ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎంపీపీ కరుణశ్రీ

## కారు జోరు.. ప్రచార హోరు..

- బీఆర్ఎస్ క్యాంపెయిన్‌కు విశేష స్పందన
- జనంతో మమేకమవుతున్న అభ్యర్థులు
- కార్నర్ మీటింగ్‌లు.. ర్యాలీలు
- ప్రతిపక్షాలపై పదునైన విమర్శలు
- ఇంటింటికీ వెళ్లి మద్దతు కూడగడుతున్న శ్రేణులు



జూలపల్లి: పెద్దాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి



పెద్దపల్లి టౌన్: నాలుగో వార్డులో దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా యువతిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

ప్రచారంలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నది. ప్రతిపక్షాలకు అందనంత వేగంతో వెళ్తున్నది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో బీఆర్ఎస్ నాయకత్వం ఎన్నికల రణక్షేత్రంలో నిమగ్నమైంది. గడపగడపనూ తడుతూ తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రత్యర్థులపై పై చేయి సాధిస్తున్నది. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో అభ్యర్థులు దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, పుట్ట మధూకర్ ప్రచారపర్వంలో తలమునకలయ్యారు. గల్లీల్లో కలియతిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మ్యానిఫెస్టోల కరపత్రాలు పంచుతూ కారు పార్టీకి మద్దతివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. యువతతో కలిసి బైక్‌ర్యాలీలు తీస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో తమదైన శైలిలో ప్రసంగిస్తూ ఆకట్టుకుంటున్నారు. చేసిన పనులు ఏకరువు పెడుతూ చేయబోయే పనులు, సమస్యల పరిష్కారంపై హామీలిస్తూ, ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ముందుకుసాగుతున్నారు.

- పెద్దపల్లి, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ)

## కొప్పుల మళ్లీ గెలువాలని..

- అమాత్యుడి సొంతూరు కుమ్మరికుంటకు చెందిన బీఆర్ఎస్‌పై నేతల సంకల్పం
- గ్రామం నుంచి ధర్మారం వరకు బైక్‌ర్యాలీ
- ధర్మారం నుంచి ధర్మపురి నృసింహుడి ఆలయం వరకు పాదయాత్ర

.. 12లో

## గ్యారెంటీలను నమ్మద్దు.. కేసీఆర్‌ను మరువద్దు

- చెయ్యికి ఓటేస్తే కష్టాలే • బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రగతి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- గూడెం, ఇందుర్తి, బాయమ్మపల్లిలో ప్రచారం

.. 12లో

ఓదెల: ఇందుర్తిలో దాసరి మనోహర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు



## విజయరమణారావు.. చిల్లర మాటలు మానుకో

- దమ్ముంటే నాపై చేసిన ఆరోపణలు నిరూపించు
- పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సవాల్

.. 9లో



అంతర్గాం: మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## చెయ్యికి ఓటేస్తే అంతా చీకటే

- ఆరు గ్యారెంటీలను నమ్మితే మిగిలేది అంధకారమే
- అభివృద్ధిని చూడండి.. కారుకు ఓటేయండి .. 12లో
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- అంతర్గాం మండలం కుందనపల్లిలో ప్రజా ఆశీర్వాదయాత్ర

## ప్రజల్లోకి వెళ్లండి

మంథని: పార్టీలో చేరిన మహాముత్తారం మండలం కనుకునూరుకు చెందిన నాయకులతో బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



- కాంగ్రెస్ గ్యారెంటీలను ఎండగట్టండి • సర్కారు చేసిన అభివృద్ధిని చెప్పండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ • బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం

.. 9లో

## ఎన్టీపీసీలో అట్టహాసంగా రైజింగ్ డే

- గాలిలోకి బెలూన్లు విడుదల • ఉత్సాహంగా మార్నింగ్‌వాక్

.. 12లో